
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
సోమవారం | 29 డిసెంబర్ 2025








ANNAMACHARYA UNIVERSITY

FIRST STATUTES
OF THE ANNAMACHARYA UNIVERSITY, 2024




# గోల్ మాల్ గోవిందం

## అన్నమాచార్య యూనివర్సిటీ అనేది అర్ధసత్యమే!

**-ఏర్పాటుకు శాసనసభ చట్టం ఉన్నా యూనివర్సిటీ నడపడానికి జీవో లేదు**

**-ఇంజినీరింగ్ కాలేజీ నుంచి యూనివర్సిటీ వరకూ తప్పు మీద తప్పు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్**

అన్నమాచార్య యూనివర్సిటీకి సంబంధించి శాసనసభ చట్టం చేసిందీ, గవర్నర్ ఆమోదం తెలిపిందీ సత్యమే... అయితే ఆ చట్టం ద్వారా కేవలం యూనివర్సిటీ ఏర్పాటు మాత్రమే జరిగింది. యూనివర్సిటీ నడపడానికి అవసరమైన రెండో దశ ప్రభుత్వ ఉత్తర్వు ఇప్పటివరకు రాష్ట్ర రాజపత్రంలో ఎక్కడా ప్రచురితం కాలేదు. ప్రభుత్వ గెజిట్‌ల పరిశీలనలో యూనివర్సిటీ బోధన ప్రారంభానికి, డిగ్రీలు ఇవ్వడానికి, కాలేజీలను యూనివర్సిటీగా మార్చడానికి అనుమతిస్తూ జారీ చేసిన ప్రత్యేక జీవో అసలు లేదన్నది స్పష్టమవుతోంది.

### ఉన్నత విద్యామండలి సిఫార్సు తర్వాత జీవో ఎక్కడ?

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చట్టం ప్రకారం యూనివర్సిటీ నడపాలంటే భూములు, భవనాలు, మౌలిక వసతులు, అధ్యాపకులు, ఆర్థిక సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి మండలి నివేదిక ఇవ్వాలి. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలి. అన్నమాచార్య యూనివర్సిటీ విషయంలో ఉన్నత విద్యామండలి పరిశీలన అనంతరం యూనివర్సిటీ నడపడానికి అనుమతిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినట్టు ఎక్కడా రికార్డు లేదు. ఈ విషయం అధికారిక ఫైల్ నోటింగ్స్, ప్రభుత్వ వెబ్‌సైట్‌లోని జీవోల జాబితా ద్వారా స్పష్టమవుతోంది.

**"దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు" అన్న చందాన తయారైంది అన్నమాచార్య యూనివర్సిటీ పరిస్థితి. పాతికేళ్లుగా తప్పు మీద తప్పు చేస్తూ ప్రతిదీ ఒప్పేనని ప్రజల్ని నమ్మిస్తూ వచ్చిన దాని యాజమాన్యం ఏడాదిన్నరగా తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ తప్పులను సరిదిద్దుకోకుండా మళ్లీ తప్పులు చేస్తూనే ఉంది. చెరువు కబ్జా చేయడం, రెవెన్యూ రికార్డులను గోల్ మాల్ చేసి చెరువును రిజిస్ట్రేషన్ భూమిగా చూపించడం, అనుమతులు లేకుండా భవనాలు కట్టుకుంటూ పోవడం, చట్టాలను తుంగలో తొక్కి ఇంజినీరింగ్ కాలేజీని యూనివర్సిటీ స్థాయికి తీసుకుపోవడం, తాజాగా సరైన అనుమతులు లేకుండానే లా కాలేజి ప్రారంభించడం వంటి తప్పులు తగ్గకుండా చేసుకుంటూ పోతోంది. తనకు మరెవరూ సాటిరారు అనే విధంగా నడుచుకుంటూ "గోల్ మాల్ గోవిందం" అన్న చందాన అడ్డదారుల్లో అలా దూసుకెళ్తోంది.**

### యూనివర్సిటీ విధివిధానాలు రాజపత్రంలో ప్రచురించలేదు

యూనివర్సిటీ నడవాలంటే తప్పనిసరిగా విధివిధానాలు (స్టాట్యూట్లు, ఆర్డినెన్సులు) రూపొందించి వాటిని ప్రభుత్వ ఆమోదంతో రాష్ట్ర రాజపత్రంలో ప్రచురించాలి. అన్నమాచార్య యూనివర్సిటీకి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి స్టాట్యూట్లు, ఎలాంటి ఆర్డినెన్సులు రాజపత్రంలో ప్రచురితమవలేదన్నది గెజిట్ రికార్డుల పరిశీలనలో బయటపడింది. స్టాట్యూట్లు లేకుండా యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, పరీక్షల విధానం, డిగ్రీల జారీ అన్నీ చట్టబద్ధంగా అమలులోకి రాలేవు.

### ఉన్నత విద్యామండలి తిప్పి పంపిన లేఖ జీవో అవుతుందా?

యూనివర్సిటీ వర్గాలు చూపిస్తున్న పత్రం ప్రభుత్వ జీవో కాదని, ఉన్నత విద్యామండలి కార్యాలయం నుంచి తిప్పి పంపబడిన లేఖ మాత్రమేనని ఆ పత్రంలోని హెడ్డింగ్, రిఫరెన్స్ నంబర్, సంతకం అధికారికంగా నిర్ధారిస్తున్నాయి. ఆ లేఖలో యూనివర్సిటీ నడపడానికి

మిగతా 2లో

## అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని విడదీయొద్దు

**-2022ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యథాతథంగాకొనసాగించాల్సిందే**

**-ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే తగిన గుణపాఠం తప్పదు**

**-వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హెచ్చరిక**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడదీయొద్దు, రద్దు చేయొద్దు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రజల ఆకాంక్షలు, భావోద్వేగాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారెవరైనా చరిత్ర హీనులవుతారన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను మొదట విభజించి, ఇప్పుడు పూర్తిగా రద్దు చేయాలనే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమైన ఆలోచనగా ఆయన అభివర్ణించారు. 17 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతానికి ఏ చిన్నపాటి మేలు చేయలేదని, అలాంటి వ్యక్తి ఇప్పుడు సాధించుకున్న జిల్లాకే మంగళం పాడాలని చూస్తుండటం అన్యాయ మన్నారు. 2022 ఏప్రిల్ 4 న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యధాతథంగా కొనసా గించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి ప్రాంతానికి అభివృద్ధి జరిగిందంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనూ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనూ మాత్రమేనని స్పష్టం చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడిన అనతి కాలంలోనే రాయచోటి పట్టణం గణనీయంగా అభివృద్ధి చెందిందని, మూడవ గ్రేడ్ మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఘనతేనని గుర్తు చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సౌకర్యవంత మైన భవనాలను అనతి కాలంలోనే సమకూర్చడంతో అటు ప్రజలకు,ఇటు



మిగతా 2లో



## మమ్మల్ని రాజంపేటలో కలపండి సారూ!

**-ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి,,**

**-పెనగలూరు ప్రజల బాధలను అర్థం చేసుకోండి,,**

**-తిరుపతి వద్దు,రాజంపేట,కడప ముద్దు**

**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు అనగానే ఉమ్మడి కడప జిల్లాలో మారుమూల ప్రాంతంగా ప్రసిద్ధి. అనేకమంది రాజకీయ నాయకులు ప్రాతినిధ్యం వహించిన మండలం. గతంలో రాజంపేట నియోజకవర్గంలో ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న పెనగలూరు మండలంలో భౌగోళికంగా అన్ని వనరులు ఉన్నప్పటికీ వ్యవసాయానికి నీటి కొరతని ఎదుర్కొంటున్న ప్రాంతం. మనదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి పెనగళూరు మండలం నుండి ప్రాతినిధ్యం వహించిన నాయకులు మండలానికి చెప్పుకోదగిన పనులు చేయకపోవడం కూడా ఈ మండల ప్రజల యొక్క దురదృష్టం. గతంలో పెనగలూరు మండలం రాజంపేట నియోజకవర్గంలో ఉండేది, కొందరు ఎన్నికల వ్యూహంలో భాగంగా పెనగలూరు మండలం రైల్వేకోడూరు నియోజకవర్గంలో కలపడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు పేరుకే రైల్వేకోడూరు నియోజవర్గం గానీ ప్రజల వారి యొక్క మనసులో రైల్వే కోడూరు వారి సొంత ప్రాంతంగా ఎప్పుడు తీసుకోలేక పోవడానికి కారణం ఎన్నో దశాబ్దాలుగా రాజంపేటకి పెనగలూరుకి ఉన్న అనుబంధమే. పెనగలూరు మండలంలో ఉన్న 16 పంచాయతీలు చెందిన ప్రజలు ఏ చిన్న

మిగతా 2లో

సూర్య www.suryaa.com






## ఉపాధిహామీ సామాజిక తనిఖీ క్షేత్రస్థాయిలో పరిశీలన

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కుక్క రాజు పల్లి అంగన్వాడి పాఠశాలలో ఆదివారం ఉపాధి హామీ గ్రామ సభ జరిగింది. సామాజిక తనిఖీలు భాగంగా గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన 22 ఫారం పాండ్స్, గడ్డి పెంపకం, మొక్కల పెంపకం, పలు అభివృద్ధి పనులపై ఏపీఓ అంజనప్ప, ఈసీ రామన్న ఆధ్వర్యంలో డి ఆర్ పి శ్రీనివాస్ నాయక్ ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం గ్రామసభలో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి జాబ్ కార్డు కలిగిన కూలికి పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామరాజు, టి ఏ వెంకటరమణ, క్షేత్ర సహాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు

## నేడు మండల సర్వ సభ్య సమావేశం : ఎంపిడిఓ ప్రసాద్

**నందలూరు మేజర్ న్యూస్:** నేడు మండల సర్వ సభ్య సమావేశం ఉన్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. మండల స్థాయి అధికారులు ఈ సమావేశం నకు హాజరు కావాలని కోరారు. ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. శాఖల వారీగా జరిగిన అభివృద్ధిపై చర్చ జరుగుతుందని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమం నకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరై తమ గ్రామ సమస్యలు పై అవగాహన కల్పించాలని కోరారు.

## ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించాలనుకోవడం హర్షనీయం

**-ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి కదిరి చంద్రపాల్**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేస్తున్నారన్న వార్తలతో ఈ రెండు మండలాల ప్రజలు ఉద్యమాలు, రిలే నిరాహార దీక్షలు చేసి తమ వ్యతిరేకతను చాటడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఈ రెండు మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలన్న ఆలోచనకు రావడం హర్షణీయమని ఒంటిమిట్ట మండల టిడిపి యువ నాయకులు కదిరి చంద్రపాల్ సీఎం చంద్రబాబు నాయుడుని ప్రశంసించారు. దీక్షలో పాల్గొన్న సోదరులకు దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులకు పార్టీ నాయకులకు అలాగే ర్యాలీలో పాల్గొన్న నాయకులకు జేఏసీ నాయకులకు పార్టీ నాయకులకు పత్రిక విలేకరులకు డ్వాక్రా మహిళలకు విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ఈనిటి ఇంచార్జ్ కదిరి చంద్రపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తీర్పును గౌరవిస్తూ ఈ ఆలోచనకు రావడం ఈ రెండు మండలాల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడమే అవుతుందన్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేస్తే ప్రజలు పడబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అనుకూలంగా కడప జిల్లాలోనే కొనసాగించాలనుకోవడం శుభపరిణామం అన్నారు.

## ప్రజా సేవలో మానవతార సంస్థ

**గాలివీడు,మేజర్ న్యూస్:** ప్రజలకు వివిధ రకాల సేవలను అందించడం ముందు ఉంటుందని సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థాని బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మానవత సమస్త సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, అభాగ్యులకు, అనాథలకు సేవ చేయడంలో ముందుంటామని ఆయన పేర్కొన్నారు. మమత సమస్తకు రెండు బాడీ ట్రెజర్‌లను అందజేసిన కుదుముల జయరాం రెడ్డి , తమటం రామకృష్ణారెడ్డి లకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు కే రామకృష్ణారెడ్డి, కేశవారెడ్డి, టివి రమణారెడ్డి, చంద్రశేఖర్ రాజు, నాగమణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని విడదీయొద్దు

**(మొదటి పేజీ తరువాయి)**పనిచేసే అధికారులకు, సిబ్బందికి ఆ భవనాలు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలో మంచి జరుగుతున్న దశలో రాజకీయ కక్షలు, దురుద్దేశాలతో జిల్లా కేంద్రాన్ని లేకుండా చేయాలను కోవడం , జరిగిన మంచిని విచ్ఛిన్నం చేస్తుండడం ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందన్నారు. ఈ నిర్ణయాలతో తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ప్రజల సహనాన్ని పరీక్షించొద్దని ఆయన హెచ్చరించారు. 2022 ఏప్రిల్ 4 న ఏర్పడిన అన్నమయ్య జిల్లా ను యథాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక ప్రక్క గూడూరు వాళ్ళు రాజకీయ పరంగా ఒత్తిడి చేసి, వాళ్ళ కోరికను నెరవేర్చుకున్నార న్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వాళ్ళ సౌలభ్యంగా, అనుకూలంగా చేసుకోగలి గారన్నారు. రాయచోటి ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను పూర్తిగా విస్మరించడం ఘోర అన్యాయమన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లె, సుండుపల్లె మండలాలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో చేర్చి, ఆ ప్రాంతాలను కడప జిల్లాలో చేర్చారన్నారు. వాటికి ఆనుకుని ఉన్న రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లెకు కలపడం చూస్తే పాలకులకు కనీస విచక్షణ కూడా లేదనిపిస్తోందని, రాజకీయ కక్షతో చేస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ కొంతమంది డ్రామాలు ఆడుచున్నారన్నారు. జిల్లా విచ్ఛిన్నానికి వ్యతిరేకంగా మాట్లాడిన బీసీ నాయకులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యంపై దాడేనని, వీటన్నింటినీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. మంచితనంతో , కష్టంతో, ఓపికతో రాయచోటి ప్రాంతంలో తాము ఎన్నో మంచి పనులు , అభివృద్ధి పనులు సాధించామని, కానీ ఈ రోజు వాటిని విధ్వంసం చేస్తున్నారని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ డ్రామాలతో నిజాన్ని దాచలేరని, అవసరమైతే పోరాటాలను మరింత ఉధృతం చేసి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆ రోజు రాష్ట్రాన్ని మూడు రాజధానులు చేస్తామంటే ఎన్నో మాట్లాడిన మీరు ఈ రోజు ప్రజల కళ్లముందే అన్నమయ్య జిల్లాను విచ్ఛిన్నం చేస్తుండడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీషర్ల పాలన నుంచి కూడా 1800 సంవత్సరంలో ఏర్పడిన జిల్లాలు ఎక్కడా రద్దు కాలేదని , అన్నమయ్య జిల్లా విచ్ఛిన్నం పై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర మనోవేదనకు, వర్ణించలేని బాధకు గురి చేస్తోందన్నారు. జిల్లాల పునర్విభజనపై ఆదివారమే నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో, మరోసారి గట్టిగా ప్రశ్నిస్తున్నామని చెప్పారు. 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యథాతథంగా కొనసాగించాల్సిందే అని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మమ్మల్ని రాజంపేటలో కలపండి సారూ!

**(మొదటి పేజీ తరువాయి)**పని కోసమైనా రాజంపేటకు వెళ్లారు. వ్యాపార,విద్య, బంధుత్వం పరంగా పెనగలూరు కి రాజంపేట తో ఉన్న సంబంధం ప్రత్యేకమైనది, పరిపాలనా పరంగా తీసుకుంటే మండల ప్రజలు రెవెన్యూ డివిజన్ ఆఫీసుకు వెళ్లాలంటే అర్ధగంటలో వెళ్లి వారు యొక్క పనులు చేసుకునే సౌలభ్యం ఉంటుంది. రాజంపేట నుండి పెనగలూరు కి 18 కిలోమీటర్లు మాత్రమే దూరం ఉంటుంది. ప్రజలు వారి యొక్క అవసరాల కోసం వెళ్ళుటకు అనువైన చోటు రాజంపేట. 2022వ సంవత్సరంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. రాయచోటి జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పుడు నుండి పెనగలూరు మండల ప్రజలు కలెక్టరేట్ కి పోవాలంటే పడే పాట్లు అన్నీ ఇన్నీ కావు. పెనగలూరు మండలం నుండి రాయచోటి పోవుటకు చాలా సమయం పడుతుంది. ఇక వారి పని జరుగుతుందా లేదా అనేది దేవుడెరుగు. పెనగలూరు నుండి రాయచోటికి పోవుటకే ఇన్ని ఇబ్బందులు పడుతుంటే రైల్వే కోడూరు ని తిరుపతి జిల్లాలో కలిపేస్తే రైల్వేకోడూరు నియోజవర్గంలోని ఓ మండలం అయిన పెనగలూరు వాసులకి ఇది శాశ్వత శాపంగా అవుతుంది. పెనగలూరు నుండి తిరుపతికి వెళ్లాలంటే సుమారు 130 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి ఉంటుంది. ఏ చిన్న పని కోసం కలెక్టరేట్ కి తిరుపతికి పోవాలంటే సాధ్యపడే పని కాదు. జిల్లా పునర్విభజనలో భాగంగా రాజంపేట జిల్లా కేంద్రంగా రైల్వే కోడూరు రాజంపేట నియోజకవర్గాలు ఉంటే బాగుంటుంది అని మండల ప్రజలు కోరుకుంటున్నారు. అలాకాకుండా రాజంపేట నియోజవర్గాన్ని కడప జిల్లాలో కలిపి రైల్వేకోడూరు ని తిరుపతి జిల్లాలో కలిపితే పెనగలూరు మండలానికి తీవ్ర నష్టం కలుగుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానసికంగా కూడా పెనగలూరు మండలం ప్రజలు తిరుపతి జిల్లాలో కలిసేందుకు జీర్ణించుకోలేకున్నారు. రాజకీయంగా చైతన్యం కలిగిన ప్రజలు ఉన్నారుగాని ఈ సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే నాయకులు లేరు. పెనగలూరు మండలాన్ని రాజంపేట నియోజకవర్గంలో కలపడం చారిత్రిక అవసరం. నేటి రాజకీయ లెక్కలతో చూడకుండా ప్రజల అవసరాలని, ఆమోదాన్ని మనోభావాల్ని పరిధిలోకి తీసుకుని పెనగలూరు మండల ప్రజల్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా మా ప్రాంతానికి పాలన సౌలభ్యం సులభతరం చేసేలా పెనగలూరు మండలాన్ని రాజంపేట నియోజవర్గంలో కలపడం నాయబద్ధమైనది. జిల్లా కేంద్రం ప్రకటించే లోపే మా న్యాయబద్ధమైన ఈ ప్రక్రియ కూడా పూర్తిచేసి మా మండలాన్ని రాజంపేట నియోజకవర్గంలో కలిపావాల్సిందిగా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని మా మండల ప్రజలు అభ్యర్థిస్తున్నారు. అలా కాకపోయినా రాజంపేటలో కడప జిల్లాలో కలిపే పక్షంలో పెనగలూరు మండలాన్ని కూడా కడప జిల్లాలో కలపాలని పలువురు కోరుతున్నారు. మా న్యాయబద్ధమైన ఈ సమస్యని ఆలోచించి న్యాయం చేస్తారని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గోల్ మాల్ గోవిందం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వ అనుమతి ఇచ్చినట్టు ఎక్కడా లేదు. అయినా దాన్నే జీవోగా చూపిస్తూ యూజీసీ గుర్తింపునకు అప్లయ్ చేయడం ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించిన చర్యగా కనిపిస్తోంది.

### బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ వాదనకు చట్టబద్ధత లేదు

బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ అయినందున ప్రత్యేక జీవో అవసరం లేదన్న వాదనకు ఎలాంటి చట్టబద్ధ ఆధారం లేదు. రాష్ట్ర ఉన్నత విద్యా చట్టాల్లో కానీ, యూనివర్సిటీ గ్రాంట్స్ నిబంధనల్లో కానీ బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీకి మినహాయింపు ఇచ్చిన నిబంధన లేదు. పాత కాలేజీలు ఉన్నాయన్న కారణంతో యూనివర్సిటీ నడపవచ్చన్న వాదన పూర్తిగా తప్పని చట్ట నిపుణులు చెబుతున్నారు.

### అనుమతులు వచ్చేవరకూ ఆగాల్సిన అవసరం లేదా?

అనుమతులు వచ్చేవరకూ ఆగాల్సిన అవసరం లేదనే వాదనకూ ప్రభుత్వ ఉత్తర్వుల్లో కానీ, రాజపత్రంలో కానీ ఎలాంటి మద్దతు లేదు. వాస్తవానికి అనుమతి లేకుండా నడిచిన యూనివర్సిటీలపై గతంలో కోర్టులు అడ్మిషన్లు రద్దు చేసిన ఉదాహరణలు న్యాయ తీర్పుల్లో స్పష్టంగా ఉన్నాయి. ఇంజినీరింగ్, డిగ్రీ తదితర పాత కాలేజీలు తమ అసలు అఫిలియేషన్ యూనివర్సిటీల పరిధిలో కొనసాగాల్సినప్పటికీ, వాటినే కొత్త యూనివర్సిటీ భాగంగా చూపిస్తూ ప్రకటనలు ఇవ్వడం, అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించిన అడ్మిషన్ బ్రోచర్లు, వెబ్‌సైట్ స్క్రీన్ షాట్లు ఆధారాలుగా ఉన్నాయి.

### తప్పుల తడకలో "న్యాయం"

యూజీసీ గుర్తింపు లేనప్పటికీ లా కాలేజీ ప్రారంభమైనట్టు నోటిఫికేషన్లు, ప్రారంభోత్సవ ఫోటోలు, పత్రికా కథనాలు ఆధారాలుగా ఉన్నాయి. అంతేకాదు జిల్లాలోని యూనివర్సిటీ కాకుండా వేరే జిల్లాలోని యూనివర్సిటీ నుంచి అఫిలియేషన్ తీసుకున్న పత్రాలు కూడా రికార్డుల్లో ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే తాళ్లపాక చెరువు కబ్జా చేసి భవనాలు కట్టారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు నడుస్తున్న ఒక యూనివర్సిటీ సరైన అనుమతులు లేకుండా నడుపుతున్న ఒక న్యాయ కళాశాలను న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రారంభించడం. ఆ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వాటిని ప్రచారం చేసిన సోషల్ మీడియా పోస్టులు, పత్రికా వార్తలు ఈ వ్యవహారానికి నైతిక ముసుగు వేసేందుకు చేసిన ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

## చెత్త బండి వచ్చిందో బయటికి తీసుకు రారండోయ్

**-వినూత్న రీతిలో వీధుల శుభ్రం**

**చిట్వేలి, మేజర్ న్యూస్:** చెత్త బండి వచ్చిందోయ్ బయటికి తీసుకు రారండోయ్ అంటూ మైకు ద్వారా వీధులు శుభ్రపరిచేందుకు చిట్వేలి గ్రామపంచాయతీ వినూత్న రీతిలో చెత్త సేకరణ కార్యక్రమం ప్రతిరోజూ చేపట్టింది. ఈ నేపథ్యంలో చెత్త సేకరించే ట్రాక్టర్లు మైకును అమర్చి గ్రామపంచాయతీ ప్రజలకు చెత్తను తీసుకొని రారండోయ్ అంటూ మైకు ద్వారా వినిపిస్తూ వీధులు శుభ్రపరుస్తున్నారు. ఈ సందర్భంగా చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ, వారుమాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత అన్న నినాదం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా చెత్త వేయడం వలన మన ఇంటి పరిసర ప్రాంతాలే అనారోగ్యాలు తెచ్చిపెట్టే స్థావరాలుగా ఏర్పడతాయన్నారు. వర్షాలు ముగిసిన తర్వాత గ్రామపంచాయతీలో తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వీధులను శుభ్రపరుస్తున్నామన్నారు. చెత్త బండి వచ్చినప్పుడే పా పార్యశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ ప్రజలు సహకరించాలని కోరారు. చెత్త బుట్టల ద్వారా ఇంటిలో ఉన్న చెత్త కార్మికులకు అందిస్తే బాగుంటుందని వారు ప్రజలను కోరారు.



## నిర్మాణంలో ఉన్న గుర్రప్పపాలెం బ్రిడ్జ్‌ను పరిశీలించిన బత్యాల

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని వెంకయ్యస్వామి దేవాలయం నుండి గుర్రప్పపాలెం పోవు మార్గంలో గుంజన ఏరుపై నూతనంగా 5 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు స్వయంగా విచ్చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జ్ నిర్మాణాన్ని పక్కా ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ మరియు సైట్ ఇంజనీర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, తెలుగుయువత మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్కసం సునీల్, శ్రీకారం శివయ్య, మనోహర్, పోతురాజు సుమన్, జడల సతీష్, కస్తూరి సూర్య, మల్లికార్జున, సాగర్ ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ డిక్కీలో దాగిన పాము



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఓ రైతు కు చెందిన స్కూటర్ డిక్కీలో పాము ప్రత్యక్షమై కలకలం రేపింది. ఆదివారం ఉదయం క్రాస్ రోడ్డు అమృత హాస్పిటల్ ఎదురుగా రైతు తన స్కూటర్ ను ఆపి వస్తువులు తీయడానికి ప్రయత్నించగా అందులోని పాము కాటు వేయడానికి బయటకు రావడంతో రైతు తో పాటు ప్రజలు ఉలిక్కిపడ్డారు. వెంటనే ఆ రైతు కర్రతో పామును చాకచక్యంగా చంపడంతో సమస్య పరిష్కారం అయింది. రాత్రి ఆ రైతు పొలం వద్దకు స్కూటర్ తీసుకెళ్లి ఉంచడంతో ఆ పాము డిక్కీలో ఉండిపోయింది. ఉదయం తన పని మీద తంబళ్లపల్లెకు రావడంతో పాము డిక్కీ లో ప్రత్యక్షమైంది.

## మాధవరం-1లోని శ్రీభద్రావతి భావనారాయణ ఆలయంలో ఘనంగా హిందూ సమ్మేళనం




**సిద్ధవటం, మేజర్ న్యూస్:** ఆర్ యస్ యస్ స్ధాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దేవస్ధానంలో ఆదివారం ఘనంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివదర్శనానంద సరస్వతి మాతాజీ విచ్చేశారు. ముందుగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాతాజీ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడటం మనందరి బాధ్యతగా తీసుకోవాలని పిల్లలకు చిన్న వయసు నుండే భగవద్గీత, రామాయణం, భారతం లాంటి గ్రంథాలు మన సంస్కృతులు, సాంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ప్రపంచానికి హిందూ శక్తిని ఐక్యతను చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నాట్య ప్రదర్శన, గీతా పారాయణ పఠనం అందరినీ ఆకట్టుకున్నాయి. ఇందులో పాల్గొన్న పిల్లలకు మాతాజీ చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం-1 గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వ తప్పిదాన్ని సీఎం చంద్రబాబునాయుడు సరిదిద్దాలి : శరత్ కుమార్ రాజు





**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట ను కాకుండా ఏ అర్హతలు లేని రాయచోటిని గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం సరిదిద్దాలని జేఏసీ నేత రాజంపేట లాయర్స్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శరత్ కుమార్ రాజు కోరారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని కొత్త బోయినపల్లి అన్నమయ్య 108 విగ్రహం వద్ద ఆదివారం రాజంపేట జిల్లా కేంద్రం కోసం జేఏసీ ఆధ్వర్యంలో వేడుకోలు, మోకాలు మీద, కళ్ళు కు గంతులు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ నేత రాజంపేట లాయర్స్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని వసతులు ఉన్న పార్లమెంటు కేంద్రమైన రాజంపేటను కాదని, ఏ వసతులు లేని రాజంపేటను జిల్లా కేంద్రం చేసిందని, అన్ని తెలిసిన చంద్రబాబు నాయుడు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని కోరారు అలాగే రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామని కోరుతున్నామన్నారు రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించేంతవరకు ఈ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లు గమనించి అన్ని అర్హతలు సౌకరాలు రాయచోటి కోడూర్ మదనపల్లి మధ్యలో ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరసనకారులు పెద్ద సంఖ్యలో కళ్లకు గంతలు కట్టుకొని, మోకాళ్లపై కూర్చుని అన్నమయ్య విగ్రహానికి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని నినాదాలు చేస్తూ, వేడుకోన్నారు. అన్నమయ్య ను మూడు ముక్కలు చేయొద్దు అంటూ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, విశ్వనాధ్ రాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, శివరామరాజు, జేఏసీ నాయకులు, తాళ్లపాక ఇసుకపల్లి మదన గోపాలపురం గ్రామస్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన భగీరథ ప్రయత్నం

### -మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో వెల్లిగల్లు ప్రాజెక్టుకు చేరుకున్న హెచ్ఎన్ఎస్ఎస్ జలాలు



**గాలివీడు,మేజర్ న్యూస్:** గాలివీడు మండలంలోని వెలిగల్లు జలాశయానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవ నుంచి కృష్ణా జలాలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవతో హంద్రీనీవా సుజల స్రవంతి కాలవ ద్వారా వెలుగల్లు జలాశయానికి ఆదివారం నీరు చేరాయి. రాయచోటి నియోజకవర్గం పూర్తిగా కరువు ప్రాంతం కావడంతో వెలిగల్లు ప్రాజెక్టుకు నదులు అనుసంధాన పనులు పూర్తి చేసి నీళ్లు పొలాలకు పారించే ఉద్దేశంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో నీటి పారుదల శాఖ అధికారులు సత్యసాయి జిల్లా నుంచి ప్రధానకారుల ద్వారా స్వల్ప అడ్డంకులు తొలగించుకుంటూ నేడు ఆదివారం ప్రయోగాత్మకంగా వెలిగల్లు ప్రాజెక్టులోకి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువల ద్వారా నీటిని మళ్ళించారు. నియోజకవర్గ ప్రజలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గం ప్రజలకు మంత్రి మండిపల్లి చేసిన భగీరథ ప్రయత్నం నేటికీ రూపం దాల్చింది భవిష్యత్తులో బీడు భూములు పచ్చదనంతో నిండితాయని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు .

## శ్రీ శ్రీ కొత్తపురమ్మ తల్లి దేవాలయానికి విరాళం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దుద్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కొత్త పురమ్మ తల్లి దేవాలయానికి చిట్వేలి మండలం కే కే వడ్డేపల్లి కాలనీకి చెందిన రేవూరి నరసింహులు కుమారుడు రేవూరి శ్రీ హరి ఆదివారం నాడు దేవాలయాని కి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ సాధు రాజగోపాల్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 50,116 నగదు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ పూజారి నాగయ్య దాత రేవూరి శ్రీహరి దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు కోడి రెడ్డప్ప రెడ్డి, సాదు తాతిరెడ్డి, కోడి రెడ్డి భాస్కర్ రెడ్డిలు శ్రీహరి కుటుంబ సభ్యులను గజమాలతో సత్కరించి శాలవాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయ చరిత్రను, ప్రతి ఏటా నిర్వహించే జాతర విశిష్టతను దాత శ్రీహరి కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా అమ్మవారి కరుణా కటాక్షాలు దాత శ్రీహరి కుటుంబ సభ్యులపై ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం దాత శ్రీహరి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా హిందూ సమ్మేళనం




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె కొత్తపల్లి బస్ స్టాప్ లోని అభయ ఆంజనేయ ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల వారోత్సవ హిందూ సమ్మేళన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రతినిధి గంగారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హిందూ మతంలో సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి హిందువు బాధ్యతగా భావించాలన్నారు. నేడు హిందూ సమాజం ఇతర మతాలకు తరలి వెళ్లకుండా మన సంస్కృతి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నేటి తరం యువతకు సైతం మన సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు తో పాటు దైవచింతన, ఆధ్యాత్మికత, దేవుని ఆరాధించడం అలవాటుగా మార్చాలని హితవు పలికారు. హిందూ బంధువులు అలనాటి పురాతన కళలు కోలాటాలు, చెక్కభజనలు ప్రదర్శించే కళాకారులను ప్రోత్సహించి గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా భక్తులు జైశ్రీరామ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భజన గురువు ప్రభాకర్ రెడ్డి, మహిళా కళాకారిణి లక్ష్మీనరసమ్మ, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, హిందూ బంధువులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగిన ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు

**- ఓటు హక్కును వినియోగించుకున్న నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌లో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగాయి.ఆదివారం జరిగిన ఈ ఎన్నికలలో ప్రధానంగా ప్రొగ్రెసివ్ ప్యానెల్ (పెద్ద నిర్మాతల పక్షం),మన ప్యానెల్ (చిన్న నిర్మాతల పక్షం) మధ్య పోటీ జరిగింది.ఈ ఎన్నికల్లో మదనపల్లె పట్టణానికి చెందిన ఏబిసి ప్రొడక్షన్,నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తన ఓటు హక్కును వినియోగించు కోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో 3,355 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారు.ఆదివారం ఉదయం ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటకు ఎన్నికలు ముగిశాయి.ఈ ఎన్నికల్లో గెలిచిన కొత్త కార్యవర్గం 2027 వరకు బాధ్యతలు నిర్వహిర్తిస్తుందన్నారు.??ప్రొగ్రెసివ్ ప్యానెల్ (పెద్ద నిర్మాతల పక్షం)లో ?దీనికి ప్రముఖ నిర్మాత సురేష్ బాబు నాయకత్వం వహించారు.ఇందులో ముఖ్య సభ్యులుగా దిల్ రాజు,అల్లు అరవింద్,అశోక్ కుమార్,కె.ఎస్.రామారావు,రవిశంకర్ యలమంచిలి, ప్రియాంక దత్ తదితరులు ఉండగా మన ప్యానెల్ (చిన్న నిర్మాతల పక్షం)లో ? ప్రముఖ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ చదలవాడ శ్రీనివాసరావు నాయకత్వం వహించారు.ఇందులో ముఖ్య సభ్యులుగా సి.కళ్యాణ్,ప్రసన్న కుమార్,వై.వి.ఎస్ చౌదరిలు ఉన్నారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా ఈ ఎన్నికలలో అధ్యక్షుడితో పాటు కార్యదర్శి మరియు 12 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎన్నుకుంటారు.చిన్ననిర్మాతల సమస్యలు,థియేటర్ల వ్యవస్థ మరియు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల అంశాలే ప్రధాన ఎజెండాగా ఈ ఎన్నికలు జరిగాయి.ఇప్పటి వరకు అందిన వివరాలు మేరకు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల కౌంటింగులో ఈసీ మెంబర్స్‌గా సి.కళ్యాణ్,సురేష్,జెమిని కిరణ్,కొల్లి రామకృష్ణ గెలిచారు.మన ప్యానెల్ నుంచి ఈసీ మెంబర్లుగా ముగ్గురు,ప్రొగ్రెసివ్ ప్యానెల్ నుంచి ఒకరు విజయం సాధించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ సురేష్ ప్రోడక్షన్స్ నిర్మాత సురేష్ బాబును మర్యాదపూర్వ కలుసుకోవడం జరిగిందన్నారు.మొదటిసారి ఫిలిం ఛాంబర్ ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు.2026లో తెలుగు సినిమాలు అద్భుత విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## మచిలీపట్నం టిడిపి జిల్లా అధ్యక్షుడిగా గురుమూర్తి గౌడ్

**- ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



**మదనపల్ల,మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం పరిశీలకులు,గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి గౌడని తెలుగుదేశం పార్టీ అధిష్టానం,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మచిలీపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆదివారం మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా తన స్వగృహంలో ఆయన శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గురుమూర్తి గౌడ్ విశేష కృషి చేశారని,మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఆయన సహకారం మరువలేనిదని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి పార్టీ అధిష్టానం మచిలీపట్నం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం శుభసూచకమన్నారు.ఆయన సారథ్యంలో మచిలీపట్నం జిల్లాలో తెలుగుదేశం పార్టీ శక్తివంతంగా తయారవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అనంతరం గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు.మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు.తనకు అన్ని విధాల సహకారం అందించిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కుడుము శ్రీనివాసులు,బొమ్మిశెట్టి పురుషోత్తం,జంగాల వెంకటరమణ, రామిశెట్టి కృష్ణ (కమలామ్మ(రి),శ్రీరామ సహదేవ నాయుడు,కొత్తిండ్ల దొరస్వామి నాయుడు,రెడ్డి రాయల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కస్తూరి

**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని గాదెల వెంకటాపురం గ్రామం నందు ఆదివారం నాడు శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ పల్లా నారాయణ ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసినటువంటి విందు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.





## వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో ఒత్తిడిలో ఉపాధ్యాయులు

**-ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫుల్లా**

**సుండుపల్లి మేజర్ న్యూస్:**సుండుపల్లి ఎస్టీయూ ముఖ్యుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరిఫుల్లా మాట్లాడుతూ ప్రస్తుతము అమలవుతున్న పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో రాష్ట్రంలోని ఉపాధ్యాయ లోకం తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయి ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు వారాంతపు శెలవు దినాలలో తనప్కుటుంబానికి సరైన న్యాయం చేయలేక, పదవ తరగతి పిల్లలకు న్యాయం చేయలేక పూర్తి స్థాయిలో ఇబ్బంది పడుతున్నారు. వారానికి ఒక రోజు శెలవు లభిస్తే ఆరోజు కూడా పాఠశాలకు వెళ్లాలని చెప్పడం వలన నిత్యము ఉద్యోగ విధిలో భాగంగా నిమగ్నమై శెలవు రోజు తనకు తన కుటుంబానికి అవసరమయ్యే అత్యవసర పనులు కూడా చేసుకోలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నా రని మహిళా ఉపాధ్యాయులు వాపోవడం జరుగుతున్నది. ఇది వాస్తవం. ఇది అందరికీ తెలిసిన విషయం. కానీ ప్రభుత్వం మాత్రం ఈ ప్రోగ్రామ్ తప్పనిసరి అని అందరూ విధిగా పాటించాలని బలవంతంగా రుద్దడం సరికాదని ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా రౌండ్ టెస్ట్ సాయంత్రము 5 గంటలకు పూర్తి అయితే ఇంటి దగ్గర కూడా రెస్ట్ లేకుండా మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా ఫలితాలను ఆన్ లైన్ లో పొందుపరచాలని నిత్యము వెబ్ ఎక్స్ మీటింగ్ లలో చెప్పడం ఉపాధ్యాయ లోకాన్ని మానసిక ఒత్తిడికి గురి చేయడంతప్ప మరేమీ లేదని, బాలురు, బాలికలు ఏదైనా అనారోగ్యానికి గురై రౌండ్ టెస్ట్‌కు రాకపోతే వారిని ఉపాధ్యాయులే రప్పించి పరీక్షలు నిర్వహించాలని చెప్పడం అన్యాయమని దీనిని ఎస్ టి యు జిల్లా నాయకత్వము పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని, అలాగే పిల్లల ఆన్సర్ పేపర్లు భద్రంగా ఉంచుకోవా లని ప్రస్తుత రౌండ్ టెస్ట్ లలో పాస్ అయి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఫెయిల్ అయితే రౌండ్ టెస్ట్‌ల పేపర్స్ తీసుకొని అమరావతి లోని కమిషనరేట్‌కు తప్పని సరిగా రావాల్సి వస్తుందని మౌఖికంగా ఆదేశాలివ్వడం మంచి పరిణామం కాదని ఇలాంటి వాటిని జీర్ణించుకోలేక ఉపాధ్యాయలోకం తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయి ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఎక్కువగా ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని కోరడమైనది. సంవత్సరానికి పాఠశాల పనిదినాలు 220 రోజులైతే ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం ఇచ్చే శెలవులు పురుష ఉపాధ్యాయులకు 22, మహిళా ఉపాధ్యాయులకు 27 అవి పోను దాదాపుగా 198 నుంచి 193 వర్కింగ్ డేస్ అయితే అందులో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అని కేవలం 98 లేక 93 రోజులలో సిలబస్ పూర్తిచేయడానికి సమయం సరిపోక ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. నిషా? తులైన టెక్స్ట్ బుక్ రైటర్స్‌ను అడిగిన ఇదివాస్తవం అని తెలుపుతారు. ఇది అధికారులు ప్రభుత్వం మెప్పు పొందేందుకు చేస్తున్న హడావిడి తప్ప మరేమీ కాదని దీనిని ఎస్‌టియు ఖండిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులుగా జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. రవీంద్రారెడ్డి జిల్లా మైనారిటీ కన్వీనర్ మున్వర్ బాషా మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు భీమ్లా నాయక్,ఆంజనేయులుఎస్టీయూ నాయకులు ఇస్మాయిల్, నాగరాజ నాయక్,వెంకట్రమన నాయక్, మణికంఠ ప్రసాద్, హుస్సేన్ బాషా, అబ్దుర్ రెహ్మాన్,అంజి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు





## జీవి పురం లో నడివీధి గంగమ్మ తల్లి జాతర

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ఓబులారిపల్లి మండలం జీవి పురంలో బలిజిపల్లి నడి వీధి గంగమ్మ జాతర అంగనంగా వైభవంగా నిర్వహించిన గ్రామస్తులు అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుగా బండి కిష్టయ్య, బండి శివరాం బండి హరీష్, మల్లీనేనివెంకటయ్య, గబ్బి ప్రసాదు, గబ్బి శీను, గబ్బి నాగరాజు, పల్లా నారాయణ, ఎన్ఆర్ ఫనీంద్ర, డబ్బి నాగేంద్ర, మొత్తం 200 కుటుంబాలు కలిసి జాతరను అంగరంగ వైభవంగా జరిపించడం జరిగినది.

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

### -సీఎం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### -మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అంటూ నినాదాలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగించాలంటూ రాయచోటి పట్టణంలో జే ఏ సి ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ చేపట్టారు.ఆదివారం మధ్యాహ్నం రాయచోటి జిల్లా కేంద్రం కొనసాగించాలంటూ మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. చెక్ పోస్ట్ శివాలయం నుండి బంగ్లా సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం బంగ్లా కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటికి వచ్చిన అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా రాయచోటిని జిల్లా కేంద్రం గా ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు.వెనుకబడిన రాయచోటిని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించేవరకు రాయచోటలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉంటామని వారు హెచ్చరించారు. అనంతరం టిడిపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటిని జిల్లా కేంద్రంగా ఉండేందుకు అన్ని అర్హుతులు ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తన సోదరుడు రాష్ట్ర రవాణా, క్రీడ యువజన శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి జిల్లా కేంద్రం రాయచోటి ఉండేందుకు కృషి చేస్తున్నార న్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాగిరెడ్డి, శ్రీనివాసరాజు, మదనమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు మౌర్య రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, రవీంద్రారెడ్డి, మహిళా నాయకురాలు సుజాత, జేఏసీ నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







## పేరుకుపోతున్న చెత్త ఏమీ పట్టనట్లు అధికారులు

### -ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తాం

### -అంబేద్కర్ సర్కిల్ వద్ద అందని త్రాగునీరు

### -పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాగా మారింది అంటున్న ప్రజలు

**చిట్వేలి, మేజర్ న్యూస్:**రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర చేయాలన్న సంకల్పంతో యుద్ధ ప్రాతిపదికన చెత్త లేని గ్రామాన్ని చేయాలన్న లక్ష్యం రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని అయితే ఇక్కడ మాత్రం అంబేద్కర్ సాక్షిగా ఎక్కడున్న చెత్త అక్కడే నిరుపయోగంగా బోరు మోటర్, అది ఎక్కడో కాదు చిట్వేలి గ్రామానికి కూసంత దూరంలో కే ఎస్ అగ్రహారం, పంచాయతీ అంబేద్కర్ ,సర్కిల్ వద్ద ఆ పంచాయతీకి సంబంధించిన అధికారులు కానీ మండలంలో ఉన్న పై అధికారులు కానీ అటువైపు చూసిన వారే కాదు ఆ ప్రాంతంలోని ప్రజలు నివాసాలు ఉంటున్న గృహాలకు పన్ను వసూలు చేస్తున్నారే తప్ప చెత్త సేకరణ కనపడదని, త్రాగునీరు అందించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని సంబంధిత అధికారులపై ఆ ప్రాంత ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం డివిజన్ అధికారి నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందించి ఆయన వచ్చి పేరుకుపోయిన చెత్తను అప్పుడు తొలగించారు. ఒక డి ఎల్ పి ఓ స్థాయి అధికారి వచ్చితే తప్ప చెత్త ఎత్తారు మరలా మరిచారు. ఇది ఎక్కడి చోద్యం అని మీరు చెత్త ఎత్త లేకపోతే త్రాగునీరు అందించలేక పోతే మా దగ్గర ఎందుకు పన్ను వసూలు చేస్తున్నారని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విసిగిపోయిన ఆ ప్రాంత ప్రజలు పంచాయతీరాజ్ శాఖ మంత్రికి మెయిల్ ద్వారా ఈ సమస్యను ఒక్కొక్కరిగా తెలియచేస్తామని అధికారులకు ఆ ప్రాంత ప్రజలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అదే జరిగితే రాష్ట్రంలో ప్రత్యేక స్థానం చోటు చేసుకున్న పంచాయతీరాజ్ శాఖ మారుమూల మండలం అయిన ఈ ప్రాంతంలో ఇంతవరకు ఇలా జరుగుతున్న అధికారులు ఏమి చేస్తున్నారన్న మొటికాయలు పడక తప్పదని ఆ ప్రాంత నివాసులు అంటున్నారు. నేరుగా ఇక్కడి సమస్యను చిట్వేలి మండల అభివృద్ధి అధికారికి పలుమార్లు తెలియచేసిన స్పందించలేదని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ ఇటు మధ్యకాలంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు ఈ ప్రాంత ప్రజలంతా ఆయనకు మొరపెట్టుకునేందుకు వస్తుంటే మండల స్థాయి అధికారులు వారికి నచ్చచెప్పి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లకుండా చేశారన్నది వారు గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఇదే తంతు జరుగుతున్న పై అధికారులు మాత్రం కింద అధికారులు ఎందుకు ఏ కారణం చేత చెత్త సమీకరణ జరగలేదు త్రాగునీరు కనెక్షన్ ఎందుకు ఇవ్వలేదు నామమాత్రంగా వీధి దీపాలు వేశారు. అన్న వాటిపై సంబంధిత పై స్థాయి కు అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా జరుగుతుందన్న మాటలు విమర్శలు గుంపుమంటున్నాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవచూపి అంబేద్కర్ సర్కిల్ వద్ద చెత్తను తొలగించడం త్రాగునీరు అందించడం పూర్తిస్థాయిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ సేవ

### -ముక్కా రూపానంద రెడ్డి ఐ క్యాంప్.

### -పాలనలో సేవే రాజకీయమని చాటి చెప్పిన ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా ఆరోగ్యమే సంకల్పంగా ముందుకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్. ఉచిత ఐ క్యాంప్ తో వేలాది మందికి వెలుగు ప్రసాదిస్తున్న సేవే పరమార్థంగా సాగుతున్నారు. స్థానిక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి అరవింద హాస్పిటల్ నుంచి ప్రత్యేకంగా డాక్టర్లను ఆహ్వానించి, ఇటీవల కోడూరులో నిర్వహించిన 6వ ఐ క్యాంపు నందు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఫాలో అప్ చెకప్ నిర్వహించారు. ఆపరేషన్ అనంతర ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించి, అవసరమైన వైద్య సూచనలు డాక్టర్లు అందించారు. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరిని డాక్టర్లు క్షుణ్ణంగా పరీక్షించి, వారి ఆరోగ్యం పూర్తిగా బాగుందని స్పష్టంగా తెలియజేశారు.అదేవిధంగా, ఈ కంటి వైద్య శిబిరంలో కొత్తగా ఓపీ సేవలను కూడా ప్రారంభించి, చూపు సమస్యలతో బాధపడుతున్న పలువురికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స, శస్త్రచికిత్సలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా, సులభంగా కంటి వైద్యం అందుబాటులోకి వచ్చింది.ఈ కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ తరఫున నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,ముక్కా వరలక్ష్మి పాల్గొని, వారు డాక్టర్లతో మాట్లాడి, శిబిర ఏర్పాట్లను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే మా ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఇలాంటి కంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి. అరవింద హాస్పిటల్ డాక్టర్లు సహకరించి ఇక్కడికి వచ్చి సేవలందించడం అభినందనీయం. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు ప్రజలకు పెద్ద ఊరట కలిగిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com





## జిల్లాస్థాయి రగ్బీ మీట్‌లో విశ్వం పాఠశాల అద్వితీయ విజయం

### - విద్యార్థులను అభినందించిన ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి

**కురబలకోట, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా రగ్బీ అసోసియేషన్ సబ్ - జూనియర్ బాలుర మరియు బాలికల జిల్లా రగ్బీ జట్టు కోసం మీట్ సెలక్షన్ ట్రయల్స్ శనివారం 2 గంటలకు చింతకాల్వలోని పోగల కుప్పయ్య స్పోర్ట్స్ గ్రౌండ్‌లో జరిగాయి.ఈ పోటీలలో విశ్వం స్కూల్ విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.ఆర్.రెడ్డి శేఖర్ -గ్రేడ్ -11 సీఈఏ,టి.యశశ్రీ - గ్రేడ్ - 9,వై.హర్షిత - గ్రేడ్ - 9,రగ్బీ అండర్ -15 బాలురు మరియు బాలికలు ఎంపికయ్యారు.ఎంపికైన జట్టు డిసెంబర్ 29 మరియు 30,2025 తేదీలలో కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని పాఠశాలకు కీర్తిని తెచ్చింది.ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియా విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలియజేసి వారికి అన్నిరకాల మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులు మరియు పి.ఇ.టి ఉపాధ్యాయులు సి.పవన్ కుమార్, ఎం.నరేంద్ర మరియు ఎన్.నవీన్ బృందాన్ని వారి విజయానికి అభినందించారు.

## వైకుంఠ ఏకాదశికి ట్రాఫిక్ నిబంధనలు -ఎస్ఐ మల్లికార్జున రెడ్డి



నందలూరు మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం (30-12-25) తెల్లవారుజాము నుండి నందలూరు టౌన్ లో ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని యస్.ఐ మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తపి, చెన్నయ్యగారి పల్లి, లేబాక గ్రామాల వైపు నుండి నందలూరు టౌన్ కు వచ్చే ప్రజలు సౌమ్యనాథ స్వామి ఆలయం వైపు దారిలో రాకుండా ఈదరపల్లి, దుర్గాపురం మీదుగా నందలూరు టౌన్ లోకి వెళ్ళవలెను అని అన్నారు. శ్రీ సౌమ్యనాథ స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులు మాత్రం నందలూరు హరిజనవాడ దగ్గర ఉన్న పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలిపి గుడి వద్దకు కాలినడకన రావాలి అన్నారు. అదేవిధంగా నందలూరు వైపు నుండి సౌమ్యనాథ స్వామి దర్శనం కోసం వచ్చు భక్తులు నందలూరు షాది ఖానా వద్ద ఉన్న పార్కింగ్ లో వాహనాలు నిలుపుకొని సౌమ్యనాథ స్వామి గుడి వద్దకు కాలినడకన రావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ సౌమ్యనాథ స్వామి దర్శనం కోసం అధిక సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పై విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయడమైనది, కావున నందలూరు మండల ప్రజలు, నాయకులు, మరియు భక్తాదులు పోలీస్ వారికి సహకరించ వలసిందిగా కోరుచున్నాము అని అన్నారు.

## వివాహ వేడుకల్లో పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లాబకష్

**రామాపురం, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో జరిగిన వివాహ వేడుకల్లో డిసిసి మాజీ అధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) పాల్గొన్నారు. పట్టణ ప్రముఖ వ్యాపారి హబీబుల్లా కుమారుడు ప్రముఖ డాక్టర్ షేక్ మహమ్మద్ అబ్బాస్ మరియు మహబూబ్ ఖాన్ కుమారుడు బాబ్జాన్ ఖాన్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లాబకష్ మాట్లాడుతూ భారత దేశంలో డిసెంబర్ 28న జరిగిన వివాహ వేడుకలన్నీ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని అన్నారు.ఎందుకంటే..జాతి పిత మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ లాంటి వారెందరో శ్రమించిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కనుక డిసెంబర్ 28 న జరిగే పెళ్లిలన్ని చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## అర్ఎస్ఎస్, బిజెపి విధానాలతో భారత రాజ్యాంగానికి ప్రమాదం

- దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించింది కమ్యునిస్టులే
- సహజ సంపదను కొల్లగొట్టడానికే ఆపరేషన్ కగార్
- మదనపల్లెలో ఘనంగా ముగిసిన శతజయంతి ఉత్సవాలు
- హాజరైన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్
- సీపీఐ నాయకులు నారాయణ,గుజ్జల ఈశ్వరయ్య,రామానాయుడు







**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సిపిఐ శతజయంత ఉత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని శ్రీకృష్ణ పంక్షన్ హాల్ నందు భారత రాజ్యాంగం పరిరక్షణ అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్,సిపిఐ సెంట్రల్ కంట్రోల్ కమీషన్ చెర్మన్ డాక్టర్ కె.నారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి అర్ఎస్ఎస్, బిజెపినే ప్రమాదమని,దేశ సంపదను కార్పొరేట్ ముసుగు వేసుకున్న దొంగలకు అప్పగిస్తున్నారని,సహజ వనరులు నాశనం చేస్తున్నారని, ప్రశ్నించే ఆదివాసులను ఆపరేషన్ కాగార్ పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తున్నారన్నారు.ఆపరేషన్ కాగార్ కేవలం కార్పొరేట్ ప్రయోజనాల కోసమేనని,ప్రకృతి సంపదను ఆధానికి దోచి పెట్టడానికే మోడి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.కొంతమంది వంద సంవత్సరాల కాలంలో కమ్యునిస్టు పార్టీ ఏమి చేసిందని అంటున్నారని, ఈ దేశంలో ప్రజల హక్కులు అడిగే ధైర్యాన్ని ఇచ్చింది,ప్రజలకు పోరాట పాఠాలు నేర్పింది కమ్యునిస్టు పార్టీనేనన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన పార్టీ అని,దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో నిర్బంధాలు,కుట్ర కేసులు ఎదుర్కొందని,ఎంతో మంది కామ్రేడ్స్ ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర కమ్యునిస్టు పార్టీదేనన్నారు.మోడి ప్రభుత్వం ప్రజల ఆహారపు అలవాట్లపైన,కట్టే బట్టల పైన ఆంక్షలు విధిస్తూ,కులాల మధ్య,మతాల మధ్య,ప్రాంతాల మధ్య చిచ్చులు పెడుతూ,హిందుత్వం పేరుతో రాజకీయాలు చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు.మోడీ ప్రభుత్వం హిందుత్వం పేరుతో మెజార్టీ ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు.ఈ దేశానికి అర్ఎస్ఎస్ ప్రమాదమని,అర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగంను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని,రాజ్యాంగంలోని లౌకిక,సామ్యవాద అనే అంశాలను తొలగించే ప్రయత్నం చేస్తోందని, రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు.అర్ఎస్ఎస్,బిజెపి నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత లౌకిక ప్రజాస్వామిక వాదులపైన ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,జిల్లా కార్యదర్శి పి.మహేష్,సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప,కార్యవర్గ సభ్యులు సాంబశివ,మనోహర్ రెడ్డి,శీను,చిన్నయ్య,వెంకటేష్,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి,మాధవ్,రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య సేవలు -విద్యాభివృద్ధికి కృషి



**కలకడ, మేజర్ న్యూస్:** కలకడ మండలంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 39 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు శ్రీ వెంకటేశ్వర అరవిందో కంటి ఆసుపత్రి తిరుపతి వారి ఆధ్వర్యంలో చేయించడం జరిగిందని అలాగే మూడు నెలల పాటు విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల శాఖ అధ్యక్షులు సయ్యద్ సాహెబ్ అన్నారు. ఆదివారం స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన నెలవారి సమీక్షా సమావేశంలో ఆ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సయ్యద్ సాహెబ్, పీవీ నాయుడు లా ఆధ్వర్యంలో నిర్వహించారు. కలకడ, కెవిపల్లి, కలికిరి మండలాలతో పాటు సంబేపల్లి మండలంలో కూడా ఉచిత సేవలు అందించినట్టు కార్యవర్గ సభ్యులు భాను తెలిపారు. గత ఏడాది మండలంలోని బాటవారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 105 మందికి తిరుపతి శ్రీ వెంకటేశ అరవేందో కంటి ఆసుపత్రి వారి కంటి పరీక్షలు జరిపి 39 మందిని ఆపరేషన్లకు ఎంపికచేసి ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి సంస్థ సభ్యులు చేసిన కృషికి ఫలితంగా ఈ నెల ఆరవ తేదీన స్పాన్సర్స్ డే నిర్వహించి సమస్త ప్రతినిధిగా హాజరైన రామిశెట్టి సుధాకర్ కు ప్రశంసా పత్రం అందజేయగా సమస్త సభ్యులకు సుధాకర్ ఆదివారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మరిన్ని ఉచిత సేవలను కొనసాగించడానికి ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహించడానికి విద్యాభివృద్ధి సంస్థ సభ్యులు కృషి చేయాలని కోరారు ప్రణాళిక ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సాహక బహుమతులు తెలియజేసి అందజేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఆ సమస్త జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాద్రి నాయుడు,గౌరవ అధ్యక్షులు కేతంరెడ్డి లక్ష్మిరెడ్డి,కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి,పీవీ నాయుడు, ఖాజా పీర్,లక్ష్మన్న, నీళ్ల భాస్కర భాను,పివి రమణ, నటరాజ్ జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### -ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గత మూడు సంవత్సరాలు అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రాయచోటి ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది ఆదివారం సాయంత్రం ప్రజాసంఘాల జేఏసీ నాయకులు టి.ఈశ్వర్,ఎమ్మార్పీఎస్ నాయకులు పవర్ ఆకుల సంఘం నాయకుడు పి రెడ్డయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు రజక సంఘం అధ్యక్షులు టి రమేష్ శ్రీనివాసులు రమణ విలేకరులతో మాట్లాడారు.గత మూడున్నర సంవత్సరాలుగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కొనసాగుతున్నదని ఇక్కడ కలెక్టర్ ఎస్పీ ఆఫీసులను ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగ్లాలు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా స్థిరపడి ఉన్నాయని ఈ పరిస్థితులలో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మారుస్తున్నట్లు రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలుపుతున్నట్లు రాజంపేట ను కడపలో కలుపుతున్నట్లు రాయచోటిని మదనపల్లిలో కలుపుతున్నట్టు వార్తలు వస్తున్నాయని దీనితో మూడు ప్రాంతాల ప్రజలు గందరగోళ్ల పరిస్థితిలో ఉన్నారని ఈ పరిస్థితి పై ప్రభుత్వ ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేశారు.





## ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం శ్రీ కొత్తపురమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దాత తన వంతు సహకారంగా రూ 50, 116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ సాధు రాజగోపాల్ రెడ్డి, కి ఆదివారం అందజేశారు. అన్నమయ్య జిల్లా,చిట్వేలి మండలం,కే కే వడ్డేపల్లి కి చెందిన దాత,రేవూరి. నరసింహులు కుమారుడు రేవూరి. శ్రీ హరి కుటుంబ సమేతంగా ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు చేపట్టారు.. ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు -దాత కుటుంబ సభ్యులను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు చందాగా అమ్మవారి చల్లని ఆశీస్సులు ఉండాలని దీవించారు. ఆలయ నిర్మాణంలో దాతల సహకారం ఎంతైనా అవసరమని ఇటువంటి దాతలను ఆదర్శంగా తీసుకొని ఆలయ నిర్మాణానికి సహకరించాలని తెలియజేశారు. కొత్తపురమ్మ ఆలయం నిర్మాణం నూతనంగా అన్ని హంగులతో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. ఎంతో మహిమ కలిగిన అమ్మవారిగా ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందారు. దాతల సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోడి భాస్కర్ రెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పల్లె పండుగ 2.0తో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం

**-అట్టహాసంగాశ్రీ దేవరాయ నల్లగంగమ్మ తల్లి నూతన చైర్మన్, పాలకమండలి ప్రమాణ స్వీకారం**

**-టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,మౌర్యా రెడ్డి.**



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** పల్లె పండుగ 2.0 తో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఆయన మేనల్లుడు, నితిన్ మౌర్య రెడ్డి తెలిపారు.ఆదివారం సంబేపల్లి మండలంలోని శ్రీ శ్రీ దేవరాయ నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం నందు జరిగిన నూతన చైర్మన్ కునాసి సుబ్బరాజు యాదవ్, పాలకమండలి, ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు . నల్ల గంగమ్మ ఆలయం వద్ద పల్లె పండుగ 2.0 కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1.90 లక్షల రూపాయల నిధులతో అమ్మవారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు ఓ పండుగ వాతావరణం లో అట్టహాసంగా దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ గా కూనాసి సుబ్బరాజు యాదవ్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులుగా కే రెడ్డమ్మ, పివి బుజ్జమ్మ, రమణ, అంచల రఘునాథయ్య, అంజనమ్మ, అంజనేయులు, నాగరాజు స్వామి కమిటీ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి నాయకుడు కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏకరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, అర్పన విద్యాసంస్థల అధినేత మదన్మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రాంప్రసాద్ రెడ్డి బోనమల్ల ఖాదర్ వల్లి ట, మడితటి రవీంద్రారెడ్డి, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ యనమల మదనమోహన్ మాదం బసిరెడ్డి, కిషోర్ చౌదరి, రమేష్ యాదవ్ పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్ బాల్,క్రికెట్ జట్లకి మహేంద్ర ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం

**- సన్మానించిన ఏపీఐఐసీ డైరెక్టర్,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతదేశంలో జాతీయస్థాయిలో నిర్వహించే సంతోష్ ట్రోఫీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుట్ బాల్ జట్లకు మహేంద్ర ప్రాతినిధ్యం వహించడం మదనపల్లె ప్రజలకు గర్వకారణమని ఏపీఐఐసీ డైరెక్టర్,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ ప్రశంసించారు.ఆదివారం మహేంద్రను డాక్టర్ మైఫోర్స్ మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేంద్ర గత పది సంవత్సరాలుగా మైఫోర్స్ సేవా కార్యక్రమాలలో అలాగే మైఫోర్స్ నిర్వహించిన క్రికెట్ ఫుట్ బాల్,హాకీ టోర్నమెంట్లు నిర్వహణలో కీలకపాత్ర పోషించి మైఫోర్స్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మనుగా మైఫోర్స్ అభివృద్ధికి సమాజ సేవలో ఎంత కృషి చేసిన మహేంద్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుట్ బాల్ టీంలో స్థానం పొంది సంతోష్ ట్రోఫీలో ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడడం మదనపల్లె ప్రజలకి గర్వకారణమని,ఇలాగే మరిన్ని విజయాలు అందుకొని భారతదేశ ఫుట్ బాల్ టీంకి ప్రాతినిధ్యం వహించే విధంగా మహేంద్ర ఎదగాలని ఆయన కాంక్షించారు.



మదనపల్లె జిల్లాలోని క్రీడాకారులకు మహేంద్ర ఒక ఆదర్శప్రాయంగా నిలిచి క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించే విధంగా కూటమి ప్రభుత్వం ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా లెవెల్ అధ్యక్షులు అమర నారాయణ,మైఫోర్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు సందీప్ రెడ్డి,విద్యాసాగర్ పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

**- కార్యవర్గ సభ్యులు సమావేశంలో తీర్మానం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** త్వరలో 2026వ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న నేపథ్యంలో మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కార్యవర్గ సభ్యుల సమావేశంలో తీర్మానించారు.శనివారం సాయంత్రం బెంగళూరు రోడ్డులో రెడ్డి సంక్షేమ సంఘం భవనం నందు కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది.అధ్యక్షులు రవికుమార్ రెడ్డి,సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు.త్వరలో నూతన సంవత్సరం – 2026లో అడుగు పెట్టబోతున్న నేపథ్యంలో రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు.సంఘం అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఇందుకు సభ్యుల సహకారం అవసరమని వారు కోరారు.ఈ సమావేశంలో



గౌరవాధ్యక్షులు రామచంద్రారెడ్డి,ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి, కోశాధికారి వై.గిరిధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కే.సుధాకర్ రెడ్డి మరియు సభ్యులు తట్టి శ్రీనివాసులు రెడ్డి,శేషాద్రి రెడ్డి,రామలింగారెడ్డి, జయ చంద్రారెడ్డి వేణుగోపాల్ రెడ్డి,రంగారెడ్డి,మాధవరెడ్డి,కరు ణాకర్ రెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి,కృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి,గంగాధర్ రెడ్డి, కోదండరామిరెడ్డి, ఆర్.వి రమణారెడ్డి,సి.భాస్కర్ రెడ్డి,ఆర్టీసీ రామలింగారెడ్డి, జనార్దన్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,సుబ్బారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,హెచ్ఎంటి జనార్దన్ రెడ్డి,సదాశివారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి మరియు కో-ఆర్డినేటర్ ఎన్.సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల

**కలకడ, మేజర్ న్యూస్ :** కలకడ టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ పారిజాన్ మనవరాలు జనాబ్ ఎమ్ ఎస్ షఫీఉల్లా కుమార్తె నూరు ఏ-ఐన్ మరియు కలకడ టౌన్ కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు జిలాని అన్న అయినటువంటి సయ్యద్ సాహెబ్ కుమారుడు ఎంఎస్ ఫాజిల్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం గుట్టపల్లి సమీపంలోని శతమానం భవతి (జిఎండి) కళ్యాణమండపం లో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరైన పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు కలకడ మండల కన్వీనర్ కమలాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్ నాయుడు షావత్ అలీఖాన్ , మోహన్ రాజ్



నాయుడు, కరిముల్లా, వెంకటరమణారెడ్డి, కె.ఎస్ మస్తాన్ అహ్మద్ నాయకులు,సద్దాం, జిలాని శివారెడ్డి, జాఫర్, నటరాజు,జావేద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## మాధవి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణంలోని మాధవి హాస్పిటల్ ఆధ్వర్యంలో పీలేరు మండలం తలపల గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 100 మందికి పైగా మహిళలు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్సలు పొందారు. మాధవి హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ. మాధవి స్వయంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న గర్భాశయ సంబంధిత వ్యాధులు, సంతాన సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాధవి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి



మాట్లాడుతూ, అవగాహన లోపం కారణంగా అనేక మంది దంపతులు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను గుర్తించలేక సంతాన సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే ఆర్థిక, రవాణా సౌకర్యాలు లేని గ్రామీణ ప్రజలకు చేరువగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అలాగే మాధవి హాస్పిటల్‌లో తొలిసారిగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఐ.యూ.ఐ ల్యాబ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, పీలేరు నియోజకవర్గ పరిధిలోని పిల్లలు లేని దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి కోరారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సూర్య
www.suryaa.com




## రంగనాయకులపేటలో నూల వారి చేసిన విందులో మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు రంగనాయకులపేటలో నూల వెంకటేష్ , సుభాషిణి ఆదివారం ఉదయం వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొని వారి అతిధ్యాన్ని స్వీకరించి వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆశీర్వదించారు. అనంతరం ఆ ఏరియాలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అమోఘం

**- ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా**

**- ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం నుండి నేటి వరకు భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బెంగళూరు బస్టాండులోని దివంగత మాజీ ప్రధాని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూదేశ సమగ్రత,ప్రజాస్వామ్య పరిరక్షణ,పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని శతాబ్దానికిపైగా పార్టీకి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,రాష్ట్ర ప్రజలకు భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికి 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చిందని గుర్తు చేశారు.అయితే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ పేద ప్రజల పొట్టకొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్విక్ మిషన్ పథకాన్ని మార్చడంపైన అభ్యతరం తెలిపారు.గతంలో ఉపాధి హామీ నిధులు 100 శాతం కేంద్రమే భరించేది,అయితే ఇప్పుడు 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రలు భరించాలని కేంద్ర నిర్ణయంపైన రాష్ట్రంపైన ఏటా కోట్ల రూపాయలు భారం పడుతోందని ఆరోపించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాల స్వస్తి పలకాలని హితవు పలికారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

**-పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి**

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా పుల్లంపేట ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వీధిలైట్లు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.ఆదివారం పుల్లంపేట గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో వీధి లైట్లు మరమ్మత్తులు మరియు అవసరమైన చోట కొత్త ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరుణ శ్రీ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.








## అంబరాన్నంటిన ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హిందూ సమ్మేళన సభ ముఖ్య వక్త రాజేంద్రప్రసాద్, ముఖ్య అతిథి శ్రీ రాముల సిద్ధాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు హిందూ సమాజం గడప లోపల కులం గడప బయట మనందరం హిందువులమని సగర్వంగా చాటి చెప్పాలని అన్నారు. ధర్మో రక్షితి రక్షిత సిద్ధాంతాన్ని ప్రతి హిందువు పాటించాలని సూచించారు. 1925లో మహారాష్ట్రకు చెందిన డాక్టర్ కేశవరాం బలిదాం హెగ్డే వాల్ ఆర్ఎస్ఎస్ స్థాపించారని నాటి నుండి హిందూ మత సంస్కృతి సాంప్రదాయాలను స్మరిస్తూ మన సంస్కృతిని కాపాడడానికి కృషి చేసినట్లు చెప్పారు. ప్రతి హిందువు విదేశీ సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతి అవలంబించాలని సూచించారు.నేటి హిందూ సమాజం మేలుకొని మన సంస్కృతి కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలి అన్నారు.ముందు గా గ్రామ ప్రజలు, హిందూ బంధువులు మూడు రోడ్ల కూడలి నుండి సభా ప్రాంగణం వరకు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు, హిందూ బంధువులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొల్హాపూర్‌లో ఆల్ ఇండియా ట్రెక్కింగ్ ఎక్స్‌పెడిషన్ - 2025

**- విజయవంతంగా పూర్తి చేసిన మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్**

**- అభినందించిన యూనివర్సిటీ చాన్సలర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ టు బీ యూనివర్సిటీకి చెందిన 16 మంది ఎన్సీసీ క్యాడెట్స్ బృందం ఆల్ ఇండియా ట్రెక్కింగ్ ఎక్స్‌పెడిషన్ – శివాజీ ట్రైల్ ట్రెక్ 2025 కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర రాష్ట్రంలోని కొల్హాపూర్‌లో విజయ వంతంగా నిర్వహించబడిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక శిబిరంలో మిట్స్ యూనివర్సిటీ నుండి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ డైరెక్టరేట్‌కు చెందిన 16 మంది ఎన్సీసీ క్యాడెట్లు,దేశ నలుమూలల నుండి 1000 మందికిపైగా పాల్గొని రాష్ట్రానికి మరియు దేశానికి గర్వకారణంగా నిలిచారు.ఈ ఎక్స్‌పెడిషన్‌లో భాగంగా క్యాడెట్లు చారిత్రాత్మకమైన పన్హాలాకోట నుండి విశాల్ ఘర్ కోట వరకు సుమారు 63 కిలోమీటర్ల దూరాన్ని కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో విజయవంతంగా పూర్తి చేశారన్నారు.శివాజీ మహారాజ్ చారిత్రక వారసత్వాన్ని గుర్తు చేసే ఈ ట్రెక్కింగ్ ద్వారా క్యాడెట్లలో శారీరక దృఢత్వం,మానసిక ధైర్యం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి మరియు దేశభక్తి భావనలు మరింత బలపడ్డాయి.ఈ కార్యక్రమంలో క్యాడెట్ల ప్రతిభా ప్రదర్శనతో మిట్స్ ఎన్సీసీ యూనిట్ సంస్థకు మరియు ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ డైరెక్టరేట్ గుర్తింపుకుగాను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్ ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్,ఎన్సీసీ 35 ఆంధ్ర బెటాలియన్ – చిత్తూరు వారు అభినందనలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుగారు మాగోడు పట్టించుకోండి

**- పార్లమెంట్‌లో ఎస్టీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టించండి**

**- ఏడాదిన్నరగా పట్టించుకోని కూటమిపై ప్రత్యక్ష పోరాటం**

**- వీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొదల నరసింహులు స్పష్టం**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అయ్యా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ కాలంగా పోరాటాల ఫలితం అసెంబ్లీలో ఆమోదించిన వాల్మీకీ/బోయల గిరిజన రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టించి ఆమోదింప చేసేవిధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు,నంద్యాల పార్లమెంట్ ఎంపీ బైరెడ్డి శబరి పార్లమెంట్‌లో చర్చించినా కొలిక్కి రాకపోవడం దారుణమన్నారు.2017 డిసెంబరు 2న అసెంబ్లీలో వాల్మీకి/బోయలను గిరిజనులుగా గుర్తించాలని బిల్లును ఆమోదించడం అభినందనీయమన్నారు.ఆ బిల్లును పార్లమెంట్‌కు పంపినా నేటికీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ప్రస్తుతం టీడీపీ,బీజేపీ,జనసేన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తోందన్నారు. వాల్మీకి/బోయల సుదీర్ఘ పోరాట ఫలితంగా సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లు స్పందించి రాష్ట్రంలో 29లక్షల జనాభా కలిగిన వాల్మీకి/బోయల హక్కు,ప్రధానమైన డిమాండ్ ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నామన్నారు. వీఆర్ఎస్ఎస్ ఆవిర్భావం నుంచీ గత అయిదేళ్ళ పాలన పూర్తవుతున్న తరుణంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేవలం రాయలసీమ జిల్లాల వాల్మీకి/బోయలను మాత్రమే గిరిజనులుగా గుర్తించాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి సిఫారుసు చేయడం జరిగిందని,కేంద్రంలోని బీజేపీకి అటు టీడీపీ,ఇటు వైసీపీ మద్దతు కొనసాగుతున్నప్పటికీ వాల్మీకిబోయల ఎస్టీ రిజర్వేషన్ బిల్లుపై కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేక పోతున్నారో వాల్మీకిబోయలకు బహిరంగంగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో టీడీపీ,బీజేపీ,జనసేన కూటమి మరో వైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని బీజేపీతో పొత్తు కొనసాగుతూ వాల్మీకి/బోయలకు ఇచ్చిన హామీపై అన్యాయం చేయవద్దని కోరుతున్నామన్నారు. పునరావృత మైయితే మరోసారి వాల్మీకిబోయల ఐక్యతతో నిర్వహించు ఐక్య పోరాటాలు,అసెంబ్లీ ముట్టడి,ఎమ్మెల్యేలు,మంత్రుల నివాసాల ముట్టడికి పిలుపునిస్తామని వీఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొదల నరసింహులు ఘాటుగా ఇటు కూటమి ప్రభుత్వానికి,అటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో పొదల నరసింహులు,బొగ్గిటి కృష్ణమూర్తి,వాల్మీకిపురం విష్ణు చైతన్య,ఉలసల మంజు,నరసింహులు, రెడ్డిశేఖర్,శ్రీనాథ్,రవికుమార్,భానుప్రకాష్,జయచంద్ర,ప్రవీణ్,పురు షోత్తం,సందీప్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

